

| | |
|---|---|
| ఉపాధ్యాయుని పేరు | : కె. వి.కృష్ణా రెడ్డి |
| విషయము | : సాంఘిక శాస్త్రము |
| తరగతి | : ౬ వ తరగతి |
| పాఠ్యాంశము | : 7.నేటి వ్యవసాయం |
| పాఠశాల పేరు | : జి. ప. ఉ. పాఠశాల |
| నెల | : సెప్టెంబర్ |
| కాలం | : 45 నిమిషాలు |
| పీరియడ్లు | : 0౬ |

<u>విషయ అవగాహన</u> :

★విద్యార్థులు గ్రామంలోని పెద్ద రైతుల యొక్క పరిస్థితికి, పెద్ద రైతు విజయకుమార్ పరిస్థితికి మధ్య భేదాలు,పోలికలు  చెప్పగలరు.
★వలసను నిర్వచించగలరు.
★ఒప్పంద వ్యవసాయం,క్రిమి సంహారకాలు వంటి కీలక పదాలకు అర్థంను చెప్పగలరు.
★ఆంధ్రప్రదేశ్ లో రైతుల ఆర్థిక పరిస్థితులపై  విమర్శనాత్మక క్లుప్తీకరణ చేయగలరు.
★ స్త్రీ-పురుష కూలీ రేట్లలో గల వ్యత్యాసాలకు గల కారణాలను చెప్పగలరు.
★ఒప్పంద వ్యవసాయం వలన కలుగు ఫలితాలను వివరించగలరు.
★సన్నకారు రైతుల యొక్క సమస్యలను ఉదహరించగలరు.

<u>ఇచ్చిన పాఠ్యాంశమును అర్థం చేసుకుని వ్యాఖ్యానించుట</u>

★పేజి నెం ౬2 పేరాను చదివి వ్యాఖ్యానిస్తారు.
★ఒప్పంద వ్యవసాయ పరిణామాలను వివరిస్తారు.
★కంపెనీల పెట్టుబడి వలన కలుగు ప్రభావాలపై తన స్వంత అభిప్రాయాన్ని చెప్పగలరు.

<u>సమాచార నైపుణ్యాలు</u>:

★పేజి నెం ౬7 లో గల పట్టికను నింపడానికి అవసరం అయిన సమాచారాన్ని సేకరించగలరు.
★సేకరించిన సమాచారాన్ని పట్టిక రూపంలో ప్రదర్శిస్తారు.
★విశ్లేషణ ఆధారంగా ముగ్గురి రైతుల యొక్క ఆర్థిక పరిస్థితులను నిర్ధారణలు చేయగలరు.

gurudeva.com

సామాజిక అంశాలపై ప్రతిస్పందన:

★రైతుల సమస్యల యొక్క నాటి,నేటి పరిస్థితుల మధ్య అన్వయం చేయగలరు.

★వడ్డీ వ్యాపారుల యొక్క ఆగడాలను సున్నితం గా ప్రశ్నిస్తాడు.

★బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని అందివ్వడమే సమస్యకు పరిష్కారంగా చెప్పగలరు.

పట నైపుణ్యాలు:

★పటం నందు వెంకటాపురం ను గుర్తించ గలరు.

★పేజి నెం.64 లో గల పటం ను చదివి విజయకుమార్ యొక్క స్థితి గతులను చెప్పగలరు

★పటం 7.1 మరియు 7.2 పటంను చదివి వ్యవసాయ రీతులను వివరించగలరు.

ప్రశంస-అభినందన-సున్నితత్వం:

★రైతుల రుణ మాఫీ కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రశంసిస్తారు.

★సూక్ష్మ రుణ సంస్థల ఆగడాలపై ప్రభుత్వానికి లేఖలు వ్రాయగలరు.

★రైతుల ఆర్థిక పరిస్థితులపై వ్యాస రచన చేయగలరు.

★రైతు ఆత్మహత్యల నివారణ  కోసం రైతు పక్షాన నిలబడి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయగలరు

| పీరియడ్ | బోధనాంశం | బోధనా వ్యూహం | బోధనా సామగ్రి | పరిశీలన |
|---|---|---|---|---|
| 1. | పాఠ్యంశం ప్రారంభం నుండి వెంకటాపురంలో చిన్న రైతుల వరకు | ప్రశ్న సమాధాన పద్ధతి , పదజాలం పై చర్చ, మైండ్ మ్యాపింగ్ | పనికి ఆహార పథకం యొక్క వివరాలతో కూడిన చార్ట్, కూలీ రేట్లతో కూడిన పట్టిక | 1.మీ ప్రాంతంలో వేరు శెనగ పంట పండక పోవడానికి గల కారణాలను చెప్పండి? 2.నైపుణ్యం లేని కార్మికులకు ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశ పెట్టిందో వివరించండి? |
| 2. | వెంకటాపురంలోని చిన్న రైతుల నుండి వెంకటా పురంలోని రైతులు-కూలీలు | ప్రశ్న సమాధాన పద్ధతి పదజాలం పై చర్చ చదువుట ప్రతిస్పందించుట | బోరు బావుల చిత్ర పటం, వివిధ రుణాలు మరియు వడ్డీ రేట్లకు సంబంధించిన వివరాలు | 1.బోరు బావుల వలన కలుగు లాభ నష్టాలను చర్చించండి? 2.బ్యాంకులు చిన్న రైతులకు రుణాలను అందించక పోవడానికి గల కారణాలను వివరించండి? |
| 3. | వెంకటా పురంలో చిన్న రైతులు -కూలీలు నుండి 64 వ పేజి చివరి వరకు | ప్రశ్న సమాధాన పద్ధతి పదజాలం పై చర్చ చదువుట ప్రతిస్పందించుట ఇంటర్వ్యూ పద్ధతి | వివిధ రకాల వ్యవసాయ పనిముట్ల చిత్రాలు గిడ్డంగుల యొక్క చిత్రం | 1.రాము గురించి నీవు తెలుసు కున్న వివరాలను చెప్పు? 2.రాము కి రవికి మధ్య గల తేడాలను వివరించండి? 3.రైతులు తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవడానికి గల కారణాలను వివరించండి? |
| 4. | 65 వ పేజి ప్రారంభం నుండి ఆంధ్రప్రదేశ్లో చిన్న రైతులు వరకు | ప్రశ్న సమాధాన పద్ధతి పదజాలం పై చర్చ చదువుట ప్రతిస్పందించుట | వివిధ రకాల వ్యవసాయ పనిముట్ల చిత్రాలు | 1.విజయ్ కుమార్ కు ఉన్న సౌకర్యాలను వివరించండి? 2.వరి కోత యంత్రం వలన కలుగు లాభ నష్టాలను వివరించండి? |

| | | | | |
|---|---|---|---|---|
| | | ఇంటర్వ్యూ పద్ధతి | | |
| 5. | ఆంధ్రప్రదేశ్ లోని చిన్న రైతుల నుండి పాఠ్యం శం చివరి వరకు | ప్రశ్న సమాధాన పద్ధతి<br>పదజాలం పై చర్చ<br>చదువుట<br>ప్రతిస్పందించుట<br>ఇంటర్వ్యూ పద్ధతి | వివిధ రకాల వ్యవసాయ పనిముట్ల చిత్రాలు | 1 ఇటీవలి కాలంలో వ్యవసాయం నందు వస్తున్న మార్పులను చర్చించండి?<br>2.కూలీలు వలస పోవడానికి ఏ ఏ కారణాలు దోహదం చేస్తున్నాయో వివరించండి? |
| 6. | కీలక పదాలు మరియు మీ అభ్యసనాన్ని మేరుగుపర్చుకోండి. | చర్చ<br>మరియు క్విజ్ నిర్వహణ | - | నోడ్స్ వ్రాయిస్తాను |

టీచర్ నోడ్సు:

★బోరు బావి వివరాలు

★వివిధ రుణాల వడ్డీ రేట్ల పట్టిక

★ఇంటర్వ్యూ కోసం ప్రశ్న ల తయారీ

ఉపాధ్యాయుని ప్రతిస్పందనలు

ఉపాధ్యాయుని సంతకం　　　ప్రధానోపాధ్యాయుని సంతకం　　　సందర్శకుల సంతకం

SEND YOUR INNOVATIVE WORKS TO kris689@gmail.com. We will upload on your name in our website.

gurudeva.com

gurudeva.com